RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 125 | జూన్ 03 బుధవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 125 | JUN 03 Wednesay 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


కాంగ్రెస్ వచ్చాకే తెలంగాణాలో సంక్షోభంలోకి కేటీఆర్ విమర్శ 2

# ఉద్యోగాల భర్తీయే లక్ష్యం

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువతకు తీపి కబురు అందించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ప్రధాన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. రాబోయే రోజుల్లో టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు సీఎం ప్రకటించారు. ప్రభుత్వంలో ఉద్యోగాల భర్తీ అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలు చేపడతామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను విజయవంతంగా భర్తీ చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాళోజీ నారాయణరావు స్ఫూర్తితో ప్రజాకాంక్షలను నెరవేర్చడమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, గత 30 నెలల పాలనలో ప్రజల ఆశయాలను నిజం చేయడంలో విజయం సాధించామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ విజన్-2047 లక్ష్యాన్ని ముంగిట ఉంచుకుని, రాచరిక పోకడలకు తావులేకుండా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రసంగంలో ప్రత్యేక తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమానికి, ఆర్థిక అభివృద్ధికి తమ ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, అందులో భాగంగానే పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు గత 13 నెలల కాలంలో రూ.22 వేల కోట్ల వ్యయంతో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించినట్లు చెప్పారు. అద్దె ఇళ్ల కష్టాల నుండి నిరుపేదలకు విముక్తి కల్పించడమే లక్ష్యంగా ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని, కొత్త రేషన్ కార్డుల

➤ మిగతా 2వ పేజిలో..

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

**దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
దేశవ్యాప్తంగా ప్రజలు, రైతాంగం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళ తీరాన్ని తాకేందుకు సిద్ధమవుతున్నాయి. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తాజా అంచనాల ప్రకారం, జూన్ 4వ తేదీన ఇవి కేరళలోకి ప్రవేశించనున్నాయి. దీనితో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలంగా వీస్తుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమైందని, దీని ప్రభావంతో రాబోయే ఆరు నుంచి ఏడు రోజుల పాటు దక్షిణ భారతదేశంలో విస్తృతంగా వర్షాలు కురుస్తాయని అధికారులు వెల్లడించారు. ముఖ్యంగా కేరళలోని పలు ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుండి 20 సెంటీమీటర్ల వరకు భారీ నుండి అతి భారీ వర్షపాతం నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కేరళతో పాటు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకలలో కూడా ఉరుములు, మెరుపులతో కూడిన

➤ మిగతా 2వ పేజిలో..

## పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- అమెరికాతో చర్చలు రద్దు చేసిన ఇరాన్,
- 'హార్ముజ్' మూసివేతకు హెచ్చరిక



**టెహ్రాన్ జనసంఘర్షణ**
పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్) ప్రాంతంలో ఉద్రిక్తతలు మరోసారి అత్యంత తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ, అమెరికాతో మధ్యవర్తుల ద్వారా సాగిస్తున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ రద్దు చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు జరుగుతున్న దౌత్య ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు సంస్థ పేర్కొంది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న సైనిక అకృత్యాల

➤ మిగతా 2వ పేజిలో..

## జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డపై..

**ఇక్కడి ఎన్నికల్లోనూ పోటీ చేస్తాం: పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ**



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణ రాష్ట్రంలో జనసేన పార్టీ ఉనికి ఎప్పటికీ ఉంటుందని, రాబోయే రోజుల్లో ఇక్కడి ఎన్నికల్లోనూ తమ పార్టీ పోటీ చేస్తుందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుండబద్దలు కొట్టారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి 13వ ఏట అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్ర ప్రజలకు మరియు ఇక్కడున్న లక్షలాది మంది జనసేన సైనికులకు ఆయన హృదయపూర్వక ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన పార్టీ ఊపిరి పోసుకున్నది, పోరాట పటిమను పుణికిపుచ్చుకున్నది ఈ తెలంగాణ గడ్డపైనేనని ఆయన గుర్తుచేశారు. ఇక్కడి నాయకులు, కార్యకర్తలు 2007-08 నాటి యువరాజ్యం కాలం నుంచే

➤ మిగతా 2వ పేజిలో..

## ఐరాస సంస్కరణల్లో సభ్య దేశాల ప్రాధాన్యతలకు పీఠం వేయాలి

**ఐక్యరాజ్యసమితిలో భారత్ డిమాండ్**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
ఐక్యరాజ్యసమితి (ఐరాస) చేపడుతున్న అంతర్గత సంస్కరణల ప్రక్రియలో సభ్య దేశాల ప్రాధాన్యతలకు అత్యున్నత స్థానం కల్పించాలని భారతదేశం స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సాగుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయా దేశాల జాతీయ యాజమాన్యాలే కేంద్ర బిందువుగా కొనసాగాలని ఐరాసలో భారత

➤ మిగతా 2వ పేజిలో..

## భారత్‌లో ఎబోలా టెన్షన్

**కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి.. అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం**

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
కాంగో, ఉగాండా తదితర ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వ్యాధి తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తుగా అప్రమత్తమైంది. ఎబోలా వైరస్‌కు చెందిన అత్యంత ప్రమాదకరమైన 'బుండిబుగ్యో' స్ట్రెయిన్ ఆయా దేశాల్లో వేగంగా విస్తరిస్తుండటంతో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా తాజా మార్గదర్శకాలను (గైడ్‌లైన్స్) జారీ చేసింది. ముఖ్యంగా డెమొక్రాటిక్

➤ మిగతా 2వ పేజిలో..



# ఉద్యోగాల భర్తీయే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి..** పంపిణీ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను అందుబాటులోకి తెస్తున్నామని, ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించి, ఉదయం పూట అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు. త్వరలోనే జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని విస్తరిస్తామన్నారు. రైతు సంక్షేమం గురించి మాట్లాడుతూ, ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ అందించి రైతులను అప్పుల బాధల నుండి విముక్తి చేశామని, తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేశామని పేర్కొన్నారు. పంటల చివరి గింజ వరకు కొనుగోలు చేస్తూ ఇప్పటికే రూ.11,300 కోట్లు ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో వేశామని, రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు.

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తెలంగాణ మహిళలు దేశ పారిశ్రామిక రంగంలో కీలక పాత్ర పోషించాలనే లక్ష్యంతో మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందించినట్లు రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం ద్వారా మహిళలు సుమారు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారని, అలాగే రాష్ట్రంలోని 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తుచేశారు. సాగునీటి రంగంపై మాట్లాడుతూ, గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం ఐదేళ్లకే దెబ్బతిందని, దానికి మరమ్మతులు చేసే భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని ఆరోపించారు. జలయజ్ఞంలో భాగంగా దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చిత్తశుద్ధితో ఉన్నామని, ఇందులో భాగంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ గట్టి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ వేడుకల్లో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీస్ అధికారులకు సీఎం చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి చేరుకుని నివాళులర్పించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఖమ్మంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హనుమకొండలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించి అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. నల్గొండ విప్లవాల పురిటిగడ్డ అని, మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి త్యాగం ఎప్పటికీ చిరస్మరణీయమని మంత్రి కోమటిరెడ్డి ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో నయనానందకరంగా అలంకరించారు.

# భారత్‌లో ఎబోలా టెన్షన్

**మొదటిపేజీ తరువాయి..** ప్రయాణాలు పెట్టుకోవద్దని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో తన అధికారిక ప్రకటన ద్వారా కోరింది. ఆఫ్రికా ఖండంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ఎబోలా వ్యాప్తిని 'పబ్లిక్ హెల్త్ ఎమర్జెన్సీ ఆఫ్ ఇంటర్నేషనల్ కన్సర్న్'గా ప్రకటించింది. అలాగే ఆఫ్రికా సీడీసీ సైతం దీనిని ఖండాంతర భద్రతా ముప్పుగా పరిగణించిందని 'ది హిందూ' పత్రిక తన నివేదికలో స్పష్టం చేసింది. ఈ అంతర్జాతీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టింది. కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించి, దేశంలోని అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాలలో నిఘాను పెంచడంతో పాటు పటిష్టమైన స్క్రీనింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతానికి భారతదేశంలో ఎబోలా (బుండిబుగ్యో స్ట్రెయిన్) కేసులు ఏవీ నమోదు కాలేదని, కాబట్టి ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అంతర్జాతీయ విమానాశ్రయాల్లో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు థర్మల్ స్క్రీనింగ్‌ను తప్పనిసరి చేశారు. గత 21 రోజుల్లో ఎబోలా ప్రభావిత దేశాల నుండి నేరుగా వచ్చిన వారు లేదా ఆయా దేశాల మీదుగా ప్రయాణించి భారత్‌కు చేరుకున్న వారు కచ్చితంగా స్వీయ నిర్బంధంలో (క్వారంటైన్) ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ గట్టిగా సూచించింది. ఒకవేళ ఆ ప్రయాణికులలో అకస్మాత్తుగా జ్వరం రావడం, తీవ్రమైన తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, విరేచనాలు కావడం లేదా శరీరంలో ఎక్కడి నుంచైనా అకారణంగా రక్తస్రావం కావడం వంటి ఎబోలా లక్షణాలు కనిపిస్తే తక్షణమే స్థానిక ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని కోరింది. అత్యవసర సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ '1075' కు కాల్ చేయాలని విజ్ఞప్తి చేసింది. సకాలంలో వైద్య సహాయం పొందడం ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఇతరులకు ఈ మహమ్మారి సోకకుండా నిరోధించవచ్చని ఆరోగ్య నిపుణులు పేర్కొన్నారు. ఈ ముప్పును ఎదుర్కొనేందుకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఞూాం) పంపింది. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక ఐసోలేషన్ వార్డులను, నిర్ధారణ పరీక్షల కోసం ప్రత్యేక ల్యాబొరేటరీలను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (×జవీ=), నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (చీజణజ) అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. విమానాశ్రయాలు లేదా ఇతర రవాణా కేంద్రాల వద్ద ఎవరైనా అనుమానిత రోగులను గుర్తిస్తే, వారిని తక్షణమే ప్రత్యేక అంబులెన్సుల ద్వారా ఐసోలేషన్ సెంటర్లకు తరలించేందుకు వీలుగా వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డపై..

**మొదటిపేజీ తరువాయి..** తనతో నడుస్తున్నారని చెప్పారు. తెలంగాణ సంస్కృతి, చరిత్రపై తనకు రాజకీయాలకు అతీతమైన గౌరవం, మమకారం ఉన్నాయని, అందుకే కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి కోట్ల రూపాయల విరాళం ఇచ్చానని తెలిపారు. కొందరు రాజకీయ నాయకులు తమ పబ్బం గడుపుకోవడం కోసం ఇంకా ఎంతకాలం ఆంధ్రా వాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారని ఆయన సూటిగా ప్రశ్నించారు. గతంలో గుంటూరులో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పెట్టినప్పుడు తాము స్వాగతించామని గుర్తుచేస్తూ, దేశంలో అంతర్భాగమైన తెలంగాణలో జనసేన పార్టీ ఉంటే తప్పేంటని నిలదీశారు. తమ పార్టీ ఎవరి తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు లొంగే ప్రసక్తే లేదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒకవేళ భయపడేవాడినే అయితే తాను రాజకీయ పార్టీ పెట్టేవాడిని కాదన్నారు. గతంలో వైసీపీ గూండాలు తనను ఏపీలో అడుగుపెట్టనివ్వమని బెదిరించినప్పుడు, వారాహి యాత్రకు అనుమతినిచ్చి ఆదరించింది ఈ తెలంగాణ ప్రాంతమేనని గుర్తుచేసుకున్నారు. ఏపీలోనే తాను అధికార పీఠాన్ని ఆశించలేదని, అలాంటిది తెలంగాణలో అధికారం కోసం రాలేదని, కేవలం వ్యవస్థలో మార్పు కోసమే ఇక్కడ పనిచేస్తున్నామని చెప్పారు. ఒక విశ్లేషకుడు చేసిన తప్పుడు వ్యాఖ్యల వల్లే ఈ వివాదం మొదలైందని, దానిపై జనసేన శ్రేణులు స్పందించి కొన్ని చోట్ల కేసులు పెట్టారని, అయితే అందులో తన ప్రమేయం లేదని వివరించారు. పార్టీ పెట్టి ఇన్నేళ్లవుతున్నా ఇంకా నోరు మూసుకుని కూర్చోవాలా అని ఆయన అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తనకు పూర్తి గౌరవం ఉందన్న పవన్ కళ్యాణ్.. తన ఫామ్‌హౌస్ చెరువును కబ్జా చేసి కట్టారని కొందరు చేస్తున్న ఆరోపణలను కొట్టిపారేశారు. ఒకవేళ అది కబ్జా అని నిరూపిస్తే ఆ భూమిని ప్రభుత్వానికే రాసిస్తానని సవాల్ విసిరారు. ప్రజాకవి గద్దర్‌తో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేస్తూ, ఆయన బతికున్నప్పుడు ఎన్నడూ పట్టించుకోని నాయకులు ఇప్పుడు తనను ప్రశ్నించడం విడ్డూరంగా ఉందన్నారు.

తెలంగాణ సమాజానికి, ఇక్కడి సామాన్య ప్రజలకు ఏపీ ప్రజలపై ఎలాంటి విద్వేషం లేదని, కేవలం కొందరు నేతలే రాజకీయం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు. ఒకవేళ తనపై దాడులు చేస్తామంటూ కొందరు బెదిరిస్తే భయపడేది లేదని, తనకు ఏపీలోనే బెదిరింపులు ఎక్కువని వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల్లో తాను ఓడిపోయినప్పుడు కూడా తెలంగాణ వాసులే తనకు అండగా నిలిచి, భవిష్యత్తులో ఇక్కడ జనసేన ఎదుగుతుందని ఆకాంక్షించారని గుర్తుచేసుకున్నారు. తాము పార్లమెంట్ తలుపులు మూసి అనాలోచితంగా చేసిన రాష్ట్ర విభజన తీరును మాత్రమే వ్యతిరేకించామని, తెలంగాణ ఏర్పాటును కాదని స్పష్టం చేశారు. ఈ గడ్డపై వ్యక్తిగత స్వేచ్ఛకు, యువత ఆకాంక్షలకు విఘాతం కలిగితే గళం విప్పే తెగువ ఇక్కడి ప్రజలకు ఉందని, అదే లక్షణం జనసేన శ్రేణుల్లోనూ ఉందన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఆయన నివాళులర్పించారు. కాగా, ఈ సమావేశం సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని పవన్ కళ్యాణ్ నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జనసేన తలపెట్టిన 'జన సంకల్ప సభ'కు పోలీసులు అనుమతి నిరాకరించడంతో, భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు తీవ్ర ఆందోళనకు దిగారు. పవన్ నివాసం వైపు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంతో, ప్రభుత్వానికి మరియు పోలీసులకు వ్యతిరేకంగా జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఇరాన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు అని, అయితే ఇజ్రాయెల్ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ ఒప్పందాన్ని స్పష్టంగా ఉల్లంఘించిందని, అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఇరాన్ బృందం వెల్లడించింది.

ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలు పూర్తిగా వెనక్కి వెళ్లాలని, అలాగే గాజా, లెబనాన్‌లలో సైనిక చర్యలను తక్షణమే నిలిపివేయాలనే తమ డిమాండ్లు నెరవేరే వరకు అమెరికాతో దౌత్యపరమైన చర్చలను తిరిగి ప్రారంభించే ప్రసక్తే లేదని ఇరాన్ గట్టిగా తేల్చిచెప్పింది. ఈ నిర్ణయం వెలువడటానికి కొద్దిసేపటి ముందే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ సోషల్ మీడియా వేదికగా అమెరికా, ఇజ్రాయెల్‌లను తీవ్రంగా హెచ్చరించారు. లెబనాన్‌లో ఉద్రిక్తతలు పెంచడం అంటే అమెరికాతో కుదిరిన విస్తృత కాల్పుల విరమణ నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనేది నిస్సందేహంగా లెబనాన్‌తో సహా అన్ని రంగాలకు వర్తిస్తుందని, ఏదైనా ఒక ప్రాంతంలో దీనిని ఉల్లంఘిస్తే అది అన్ని వైపులా ఉల్లంఘించినట్లే అవుతుందని అరాక్చీ పేర్కొన్నారు. దీనివల్ల భవిష్యత్తులో వచ్చే తీవ్ర పరిణామాలకు అమెరికా, ఇజ్రాయెల్ దేశాలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

అమెరికాతో దౌత్య సంబంధాలను తాత్కాలికంగా తెంచుకోవడంతో పాటు, ఇరాన్ అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన వ్యూహాత్మక చర్యకు తెరలేపింది. తన కూటమి దేశాలతో కలిసి అంతర్జాతీయ చమురు రవాణాకు అత్యంత కీలకమైన 'స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్' (హోర్ముజ్ జలసంధి)ను పూర్తిగా స్తంభించిపోయేలా చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసినట్లు ప్రకటించింది. దీనితో పాటు ఎర్రసముద్రంలోని 'బాబ్ ఎల్ మండేబ్' జలసంధిలోనూ ఇతర వ్యూహాత్మక పంథాలను అస్త్రాలుగా మార్చుతామని తెలిపింది. తద్వారా ఇజ్రాయెల్ మరియు దానికి మద్దతు ఇస్తున్న పశ్చిమ దేశాలను ఆర్థికంగా, సైనికంగా 'శిక్షించాలని' ఇరాన్ కూటమి నిర్ణయించింది. గాజా, లెబనాన్‌లలో ఇజ్రాయెల్ క్రూరమైన ఆర్మీ ఆపరేషన్లను తక్షణమే ఆపకపోతే ఈ ప్రతిఘటన మరింత తీవ్రంగా ఉంటుందని ఇరాన్ పట్టుబడుతోంది. ఇరాన్ తీసుకున్న ఈ తాజా నిర్ణయాల వల్ల అంతర్జాతీయంగా చమురు సరఫరాకు తీవ్ర విఘాతం కలగడమే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని అంతర్జాతీయ

# ఐరాస సంస్కరణల్లో సభ్య దేశాల ప్రాధాన్యతలకు పీఠం వేయాలి

**మొదటిపేజీ తరువాయి.** శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ పిలుపునిచ్చారు. ఐరాస ఆర్థిక, సామాజిక మండలి (జుజూూజ) ఆధ్వర్యంలో నిర్వహించిన అభివృద్ధి కార్యకలాపాల విభాగ ప్రత్యేక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సదస్సు సందర్భంగా ఐరాస డిప్యూటీ సెక్రటరీ, యునైటెడ్ నేషన్స్ సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గ్రూప్ చైర్ అమీనా జె. మహమ్మద్‌తో ఆయన కీలక చర్చలు జరిపారు. ఐరాస నిర్వహించే వివిధ అంతర్జాతీయ కార్యకలాపాల్లో అభివృద్ధి విభాగానికి ఉన్న ప్రాధాన్యతను ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించకూడదని హరీశ్ కోరారు. ప్రపంచవ్యాప్త అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం కావాలంటే, వాటి రూపకల్పన మరియు అమలు ప్రక్రియ అంతా ఆయా సభ్య దేశాల అవసరాలు, ప్రాధాన్యతలు, స్థానిక విధానాల ఆధారంగానే సాగాలని, అందువల్ల సభ్య దేశాల జాతీయ భావనను ఎట్టి పరిస్థితుల్లోనూ బలహీనపరచకూడదని స్పష్టం చేశారు.

ఐరాస రెసిడెంట్ కోఆర్డినేటర్ వ్యవస్థలో ప్రస్తుతం చేపట్టాలని భావిస్తున్న మార్పులు, సంస్కరణలు సభ్య దేశాల అభివృద్ధి లక్ష్యాలకు మరింతగా సహకరించేలా ఉండాలని పర్వతనేని హరీశ్ అభిప్రాయపడ్డారు.

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముందస్తు జాగ్రత్త చర్యగా కేరళలోని మొత్తం తొమ్మిది జిల్లాలకు అధికారులు ఇప్పటికే ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేస్తూ ప్రజలను అప్రమత్తం చేశారు.

## జూన్ 4న కేరళలోకి

## నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి.** ఈ రుతుపవనాల రాకతో దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్పంలోని పలు చోట్ల ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వర్షాల సమయంలో గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, దీనివల్ల విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, తాత్కాలిక నిర్మాణాలు దెబ్బతినడం మరియు వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లే ఆస్కారం ఉందని అధికారులు తెలిపారు. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ స్థానిక అధికారుల సూచనలను పాటించాలని సూచించారు. కాగా, గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, వడగాల్పులతో అల్లాడిపోతున్న ఢిల్లీ-ఎన్‌సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా వంటి ఉత్తరాది రాష్ట్రాల ప్రజలకు ఇకపై ఉపశమనం లభించనుంది. ఆయా ప్రాంతాలలో ఇప్పటికే గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయని, త్వరలోనే అక్కడ కూడా ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీస్తూ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. వీటితో పాటు మధ్యభారతంలోని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, అలాగే తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోనూ రాబోయే రోజుల్లో వర్షాలు కురిసేందుకు అనుకూల వాతావరణం ఉందని వివరించింది.

## తెలంగాణా భవన్‌లో ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)... తెలంగాణ తల్లి విగ్రహానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పలువురు కళాకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన కేటీఆర్, రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ పాలనపై నిప్పులు చెరిగారు. ఒకప్పుడు దేశంలోనే అభివృద్ధి, సంక్షేమానికి మారుపేరుగా నిలిచిన తెలంగాణ... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా సంక్షోభంలోకి నెట్టబడిందని ఆరోపించారు. పదేళ్ల పాటు సంక్షేమ పథకాలతో వర్ధిల్లిన పుష్కర తెలంగాణను... ఈ ఆరు నెలల కాలంలోనే ముష్కర, నిష్ఫల తెలంగాణగా మార్చేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు. 'వడ్డించిన విస్తరి' లాంటి రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలకులు ప్రస్తుతం కుక్కలు చింపిన విస్తరిగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఈ దుస్థితి ఎక్కువ కాలం సాగదని, రాబోయే 2028 డిసెంబర్ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు పట్టం కడతారని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకుంటూ, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన అసమాన పోరాటాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఉద్యమ స్ఫూర్తిని రగిలించేందుకు కేసీఆర్ ఎన్నో అద్భుతమైన పాటలు రాశారని, "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో" అనే

## చర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక

- పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు చీమలమర్రి మురళీకృష్ణ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల, జూన్ 2(జనసంఘర్షణ ): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువత, ప్రజలు చేసిన త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల ఆకాంక్షల ఫలితమని, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల సర్పంచులు, అనుబంధ సంఘ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలుగోన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ పార్టీ జెండాలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ

- అమరవీరుల త్యాగాలకు శ్రద్ధాంజలి.. జాతీయ,పార్టీ జెండాలను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా





2-6-2026జన సంఘర్షణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్‌లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు.ఆ తర్వాత జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించారు.వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు మరియు కార్యకర్తలతో ఉత్సాహంగా మెచ్చా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని గుర్తు చేసుకున్నారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసిందని. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై విమర్శలు గుప్పించారు. ఎన్నటికైనా తెలంగాణకు గులాబీ జెండా మాత్రమే శ్రీరామ రక్ష అని మళ్ళీ కెసిఆర్ని ముఖ్యమంత్రిని చేసేదాక ప్రతి ఒకరు మరింత కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామస్వామి, జూపల్లి రమణరావు, మోహన్ రెడ్డి, బం ప్రకాశ్ రావు, కాసాని నాగ శేష పద్మ(చంద్ర మోహన్), సంక ప్రసాద్, కౌన్సిలర్లు రవి, డా భూక్యా జ్యోతి(ప్రసాద్), మాజీ జడ్పిటిసిసున్నం నాగమణి, జుజ్జూరపు శ్రీరామ్ మూర్తి గూడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్న, యేలేటి పార్వతి, రఘురాం, ఆరేపల్లి సౌజన్య(గోవింద్), నాని, తగరం జగన్నాథం జిల్ల శ్రీదేవి, సంకుల స్వరూపా, శ్రీను, బజారయ్య, మండవ సత్య, మోటూరి మోహన్, బుజ్జి బాబు, దిలీప్, జక్కుల రాంబాబు, అప్పారావు, ఉస్మాన్, రఫీ, తుంపాటి రమేష్, చిన్నబ్బాయి, ఆరేపల్లి రాంబాబు, ఏసు, అమీర్, గంగాధర్, వెంకన్న, ధర్మ, బన్ను ప్రదీప్, భారత, భార్గవ్, రహీమ్ తదితరులు ఉన్నారు.

## భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో ఘనంగా 12వ తెలంగాణ ఆవిర్భావ వేడుకలు




భద్రాచలం, జూన్ 2 (జన సంఘర్షణ) 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఐటిడిఏ ప్రాంగణంలోని రవాణా శాఖ భద్రాచలం యూనిట్ కార్యాలయంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో ప్రాణాలర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, పోలీస్ కిష్టయ్య, వేణుగోపాల చారి, యాది రెడ్డి, కవితతో పాటు సుమారు 1200 మంది అమరుల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా ఘనంగా స్మరించుకున్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్రను గుర్తుచేసుకున్న ఎంవీఐ వెంకట పుల్లయ్య.. గతంలో కొత్తగూడెం తాలూకా టీఎన్జీఓల అధ్యక్షుడిగా, తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్‌గా, అలాగే పొలిటికల్ జేఏసీ కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ కన్వీనర్‌గా ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించిందని, రవాణా శాఖలో కూడా ప్రజలకు మేలు చేసే ఎన్నో సంస్కరణలు అమలవుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల విలువైన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా రవాణా శాఖ పని చేస్తోందని, ఇందులో భాగంగానే 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని ఎంవీఐ పేర్కొన్నారు. అమరులు కన్న కలలు సాకారం కావాలని, తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించిన ఈ కార్యక్రమంలో ఏఎంవీఐ రాజశేఖర్ రెడ్డి, టీజీఓ ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు, కానిస్టేబుళ్లు శివయ్య, నాగేశ్వరరావు, భీముడు, మొబైల్ కోర్టు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.






## 6500 మంది పోలీస్ అధికారులతో మెగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ సీవీ ఆనంద్



వర్ని:జూన్01( జన సంఘర్షణ) నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం. రుద్రూర్ మండలంతో పాటు తెలంగాణ ప్రతి ఒక్క పిఎస్ తెలంగాణలో సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ సవాళ్లను ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సరికొత్తగా మారాలని పిలుపునిచ్చిన డీజీపీ. రాష్ట్రంలో ఆహార కల్తీ నిరోధక విభాగంతో పాటు రోడ్ సేఫ్టీ, టెక్నాలజీ, విజిలెన్స్ కోసం కొత్త విభాగాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి. ప్రజల కోసం ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు సందర్శన వేళలుగా కేటాయించాలని ఆదేశం.

## 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

- బిజెపి పార్టీ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ



రుద్రూర్ : జూన్ 02( జన సంఘర్షణ) నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమం కోసం పోరాడి అమరులైన వీరులందరిని స్మరించుకుంటూ, జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ తెచ్చింది తెలంగాణ ప్రజల కోరిక మేరకు బిజెపి పార్టీనే .. ఈరోజు తెలంగాణ మేము తెచ్చాము మేము ఇచ్చాము అనేవాళ్ళు దాంబికాలు పలకడం తప్పితే అందులో వాస్తవం ఏమీ లేదు... తెలంగాణ కావాలి అని కోరుకున్నారు తెలంగాణ ప్రజలు..వారి కోరికకు మద్దతు తెలిపి వారి కోసం పోరాడింది బిజెపి. సుష్మా స్వరాజ్‌ది ముఖ్యపాత్ర.. ఆమెను అందుకే తెలంగాణ చిన్నమ్మ అంటారు ఇప్పటికి కూడా. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండూరి ప్రశాంత్ గౌడ్, కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్ ఉపాధ్యక్షులు బేగరి వినోద్ కుమార్, భోజిగొండ అనిల్, బివి గుప్తా. కటిక రామరాజు చిదుర మహిపాల్. బేగరి శివప్రసాద్, కుమ్మరి గణేష్, ఎర్రోళ్ల గంగాధర్. పార్వతి మురళి. బైండ్ల బాలరాజ్, గౌతి కళ్యాణి, మామిడి శ్రీనివాస్, బైండ్ల సంజీవ్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

- పోలీస్ స్టేషన్ నందు ఘనంగా జెండా ఆవిష్కరణ ఎస్సై సాయన్న



రుద్రూర్: జూన్ 02(జన సంఘర్షణ) నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో రుద్రూర్ సీఐ ఆఫీస్ వద్ద రుద్రూర్ సిఐ ఈరోజు 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఐ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.
అలాగే రుద్రూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై సాయన్న అలాగే పోలీస్ బృందం పోలీస్ స్టేషన్ వద్ద 12వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎస్సై సాయన్న. ఎస్సై, పోలీస్ సిబ్బంది ఘనంగా జెండా ఆవిష్కరణ చేశారు.

## 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం గ్రామపంచాయతీ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు



రుద్రూర్: జూన్ 02(జన సంఘర్షణ) నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో ఉదయం 8 గంటలకు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద గ్రామ పంచాయతీ సెక్రెటరీ, గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత శేఖర్, ఉప సర్పంచ్ వారితోపాటు పదార్ 16 వార్డ్ నంబర్స్ జెండా ఆవిష్కరణ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది. నిత్య అవసర సర్ఫులు వర్కర్స్ కు అందజేశారు. బేగరి సావిత్రి, జి. నాగయ్య, కళావతి, నీలవ్వ, సతీష్, ఎర్ర సాయవ్వ, జి.గంగారాం, లింగవ, బి. శీను, జి. శీను, కె.శీను, నీరడి శంకర్, బన్నీ, ఎన్ సురేష్, బి సాయిలు, పార్వతి చందర్, బి బడా సాయన్న, నర్సింలు, గైని సాయి, జి రాజు, అడప చందర్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్, డపిస్ట్)కి ఘన సన్మానం




హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ) : కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్, డపిస్ట్) తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు ఆట, పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ, అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారంఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వెంకట రామారావు, అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యంలో పూల మొక్కను అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించారు.

# మెప్మా ఉద్యోగుల పే-స్కేల్ అలవెన్సులను పునరుద్ధరించాలి

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి
- ఎలాంటి నోటీసు లేకుండా అలవెన్సుల కట్.. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో మెప్మా ఉద్యోగులు

ఇల్లందు జూన్ 2 (జన సంఘర్షణ)

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, వారికి రావాల్సిన పే-స్కేల్ అలవెన్సులను వెంటనే పునరుద్ధరించాలని మెప్మా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను కోరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెప్మా ఉద్యోగుల ప్రతినిధులు మంగళవారం ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గత 23 సంవత్సరాలుగా రాష్ట్రంలో సుమారు 378 మంది ఉద్యోగులం అత్యంత నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.తమ సుదీర్ఘ సేవలను గుర్తించిన ప్రభుత్వం గతంలో జీవో నెంబర్ 157 ద్వారా మెప్మా ఉద్యోగులందరికీ పే-స్కేల్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ మేరకు మార్చి 2025 వరకు అలవెన్సులతో కూడిన జీతాలు అందాయని తెలిపారు. అయితే, ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండా ఏప్రిల్ 2025 నుండి అలవెన్సులను నిలిపివేసి, కేవలం బేసిక్ పే మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉద్యోగుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని క్షేత్రస్థాయి పరిస్థితిని వివరించారు. ఈ సమస్యపై ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సుల ప్రకారం.. అలవెన్సులు మంజూరు చేసే ప్రతిపాదనల ఫైల్‌ను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆమోదించారని ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆ ఫైల్ గౌరవ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిశీలనలో ఉందని, ఆ ప్రక్రియను వేగవంతం చేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో 'సెర్ప్' సంస్థ తరహాలోనే, మెప్మా కూడా అన్ని మున్సిపాలిటీల్లో అతి తక్కువ సిబ్బందితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను విజయవంతంగా అమలు చేస్తోందని గుర్తుచేశారు. ముఖ్యంగా, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి" కార్యక్రమాన్ని పట్టణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడానికి రాత్రింబవళ్లు



శ్రమిస్తున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. కావున, స్థానిక పెద్దదిక్కుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య సానుకూలంగా స్పందించి, తమకు కూడా 'సెర్ప్' ఉద్యోగుల మాదిరిగానే పూర్తిస్థాయి పే-స్కేల్ అలవెన్సులతో కూడిన జీతాలు అందేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మెప్మా ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు ప్రార్థించారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెప్మా ఉద్యోగుల సంఘ నాయకులు,నాగయ్య, నాసార్ అహ్మద్, మధు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉమ్మడి మండలాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కోటగిరి /జున్ 2/(జన సంఘర్షణ)

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కోటగిరి పోలీస్ స్టేషన్ నందు తాసిల్దార్ కార్యాలయం నందు ఎంపీడీవో కార్యాలయంలో సహకార సంఘంలో అంగన్వాడి కేంద్రాలలో హైస్కూల్లో మార్కెట్ కమిటీ కార్యాలయంలో అదే విధంగా పోతంగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎంపి డివో కార్యాలయం హైస్కూల్లో అంగన్వాడి కేంద్రాలలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు మువ్వన్నల జెండాలను ఎగురవేసి పథకానికి వందనం సమర్పించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు పోతంగల్ గ్రామపంచాయతీ 24 మంది సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. కోటగిరి బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండా ఎగరవేసి తదనంతరం బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేసి జాతీయగీతం, తెలంగాణ గీతాన్ని ఆలపించారు టపాసులతో లక్ష్మి టపాసులతో బస్టాండ్ ఆవరణ ఓరెత్తింది. బిఆర్ఎస్ నాయకుడు తెల్ల రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ సాధించటానికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తన ప్రాణానికి సైతం లెక్కచేయకుండా నిరాహార దీక్ష పూనుకొని తెలంగాణను సాధించిన మహా నాయకుడు కెసిఆర్ అన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బీదవారికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కేసిఆర్ కిట్టు రైతుబంధు రైతు బీమా వికలాంగుల పెన్షన్ వీడో పెన్షన్ ఒంటరి మహిళ పెన్షన్ బీడీ కార్మికుల పెన్షన్ దళిత బంధు, యంత్ర లక్ష్మి పథకాలను ప్రవేశపెట్టిన మహానీయుడి కెసిఆర్ బాన్సువాడ నియోజకవర్గం లో 12 వేల డబుల్ బెడ్రూంలో మంజూరు చేసిన ఘనత కేసిఆర్కే దక్కిందని అన్నారు బాన్సువాడ నియోజకవర్గాన్ని కొన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల తాసిల్దార్ ఎంపీడీవో విష్ణు గ్రామపంచాయతీ సెక్రెటరీ సందీప్ గ్రామ సర్పంచ్ బర్ల మధుకర్ విండో చైర్మన్ కూచి సిద్దు ఏఎంసీ ఉపాధ్యక్షులు అనిల్ కుల కర్ని మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు అబ్దుల్ అమిద్ తే ళ్ల రవికుమార్, కిషన్, కొల్లూరు కిషోర్, నజీర్, వహీద్, కన్నం దావులయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రెస్ క్లబ్‌లో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలు: జెండా ఆవిష్కరించిన అధ్యక్షుడు గుర్రం రాజేష్

ఇల్లందు జూన్ 2 (జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రెస్ క్లబ్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. జూన్ 2వ తేదీన రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు గుర్రం రాజేష్ ముఖ్య అతిథిగా పాల్గొని, జాతీయ జెండాతో పాటు తెలంగాణ జెండాను ఆవిష్కరించారు.

**అమరుల త్యాగాల స్మరణలో..**

జెండా ఆవిష్కరణ అనంతరం గుర్రం రాజేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

"కోట్లాది ప్రజల దశాబ్దాల కల, ఎందరో అమరుల బలిదానాల ఫలమే నేటి స్వరాష్ట్రం. జర్నలిస్టులుగా మన హక్కుల కోసమే కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం, తెలంగాణ ప్రగతి కోసం నిరంతరం శ్రమించాలి."

– గుర్రం రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

# 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పల్లె పల్లెనా పల్లవించిన పాట

- పోరుబాటలో నడిచిన సాహసాల మూట మన తెలంగాణ

రుద్రూర్ : జూన్ 02( జన సంఘర్షణ )



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండలం తాసిల్దార్ ఆఫీస్ వద్ద రెండో తారీకు నాడు మంగళవారం తాసిల్దార్ తారాబాయి మండల ఆఫీస్ వద్ద 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు.

రుద్రూర్ ఎంపీడీవో ఆఫీస్ 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో బాలగంగాధర్ ఎంపీడీవో ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఐకెపి ఆఫీస్ 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా జెండా ఎగరేశారు .తాసిల్దార్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్, ఐ కె పి ఆఫీస్ 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గవర్నమెంట్ ఎంప్లాయిస్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు జెండా ఆవిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

# సాయి సామల చెస్ అకాడమీ సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు..

బోధన్: జూన్ 02 జన సంఘర్షణ



సాయి సామల చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చెస్ సమ్మర్ క్యాంప్ 2026 ముగింపు కార్యక్రమం మంగళవారం సాయంత్రం రాకాసిపేట్‌లోని భీముని గుట్ట అయ్యప్ప దేవాలయం ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ జడ్జి, మాజీ ద్వితీయ శ్రేణి మేజిస్ట్రేట్ శేష తల్పసాయి హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా రిటైర్డ్ తహసీల్దార్, పి. విశ్వనాథం, ఆర్య సమాజ్ చిదుర ప్రదీప్ గుప్తా , న్యాయవాది మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ డా. పి. సమ్మయ్య పాల్గొన్నారు. ఫైనల్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు, సమ్మర్ క్యాంప్‌లో పాల్గొన్న అందరు విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు, ట్రోఫీలు, మెమెంటోలు ప్రదానం చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శేష తల్ప సాయి మాట్లాడుతూ... చెస్ క్రీడ విద్యార్థుల్లో ఏకాగ్రత, సహనం, వ్యూహాత్మక ఆలోచనను పెంపొందిస్తుందని, ఇలాంటి సమ్మర్ క్యాంప్‌లు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అకాడమీ కోచ్, కోఆర్డినేటర్ సాయిబాబా సామల మాట్లాడుతూ... విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భాష ఏదైనా, యాస ఏదైనా, తెలంగాణ గుండె చప్పుడు ఒక్కటే, అందరికీ..... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

వర్ని :జూన్ 02( జన సంఘర్షణ )






నిజామాబాద్ జిల్లా వర్ని మండలం. వర్ని గ్రామపంచాయతీ వద్ద వర్ని సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. వర్ని తాసిల్దార్ ఆఫీస్ తాసిల్దార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. వర్ని పోలీస్ స్టేషన్ నందు ఎస్సై జెండా ఆవిష్కరణ చేశారు పరిధిలో ఉన్న. 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ... మోస్రా గ్రామంలో సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. తాసిల్దార్ ఆఫీస్. గ్రామపంచాయతీ జెండా ఆవిష్కరణ చేశారు. చందూర్ మండలం తాసిల్దార్ ఆఫీస్. గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. రుద్రూర్ గ్రామ పంచాయితీ గ్రామ సర్పంచ్ జెండా ఆవిష్కరణ చేశారు. రుద్రూర్ తాసిల్దార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీడీవో ఆఫీస్ రుద్రూర్ బాలగంగాధర్ జెండా ఆవిష్కరణ చేశారు. రుద్రూర్ సి ఎ ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. రుద్రూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై సాయన్న పోలీసు బృందం జెండా ఆవిష్కరణ చేశారు. కోటగిరి మండలం తాసిల్దార్ ఆఫీస్. ఎంపీడీవో ఆఫీస్. పోలీస్ స్టేషన్ సునీల్ జెండా ఆవిష్కరణ చేశారు. కోటగిరి గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ జండా ఆవిష్కరణ చేశారు. పోతంగల్ తాసిల్దార్ ఆఫీస్. గ్రామపంచాయతీ జెండా ఆవిష్కరణ చేశారు. వర్ని. రుద్రూర్. మోస్రా. చందూర్. కోటగిరి. పోతంగల్. ఆరు మండలాలలో ప్రతి గ్రామపంచాయతీ. రుద్రూర్ సిఐ ఆఫీస్. వర్ని పోలీస్ స్టేషన్. కోటగిరి పోలీస్ స్టేషన్. పలు గ్రామపంచాయతీలు ప్రతి గ్రామంలో ప్రతి మండలాలలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకున్నారు.

# వ్యవసాయ అధికారిణి బదిలీపై వెళ్తున్న సుప్రియ

- అదే స్థానంలో అరుణ్ నియామకం

పోతంగల్/జూన్/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల వ్యవసాయ అధికారిని కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహించి. అనేకమంది రైతుల హృదయాలలో మంచి పేరు సంపాదించి అనేక రకాల సలహాలు. సూచనలు అందిస్తూ ,అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు మంచి మంచి సలహాలు సూచనలు చెబుతూ రైతులతో ప్రేమాను రాగాలతో వ్యవసాయానికి సంబంధించి అవగాహన చెబుతూ, రైతుల పట్ల మంచి అనుభవాన్ని పంచి గొప్ప అధికారినిగా పేరు సంపాదించి మంగళవారం పోతంగల్ మండలం నుండి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా సుప్రియ పలు గ్రామస్తులు శాలువాతో సత్కరించారు. ఆమె స్థానంలో నూతనంగా పోతంగల్ మండల వ్యవసాయ అధికారిగా అరుణ్ బాధ్యతలు స్వీకరించారు ఆయనకు కూడా శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పోతంగల్ మండల ఏవో నిషిత, హెగ్డోలీ ఏ ఓ శంకర్, హంగర్గా సర్పంచ్ ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ దుర్కి గోపాల్ గ్రామస్తులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# హంగర్గ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

పోతంగల్/జూన్ 2/(జన సంఘర్షణ)




పోతంగల్ మండలంలోని హంగర్గ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి ఫోటోకు పూల మాల వేసి గ్రామ సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయ్ భాస్కర్, ఉప సర్పంచ్ దుర్కి గోపాల్, పంచాయతీ సెక్రటరీ గంగారం, మాజీ ఏ ఎంసి చైర్మన్ నీరడి గంగాధర్, ఆశ వర్కర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక..

బిర్కూర్ /జూన్ 2/(జన సంఘర్షణ)




కామారెడ్డి జిల్లా బీర్కూరు మండలం నూతన ప్రెస్ క్లబ్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొప్పుల గంగాధర్, అధ్యక్షులుగా దుర్గం సాయిలు, ఉపాధ్యక్షులుగా కే. నారాయణ, ఏ.గాంధీ, ప్రధాన కార్యదర్శిగా పి. విటల్, కోశాధికారిగా పి .సునీల్, కార్యదర్శిగా కుమ్మరి అశోక్, కార్యవర్గ సభ్యులుగా ఎం. నగేష్, ఎస్. బాలకృష్ణ, ఎన్. శ్రీనివాస్ కే.కృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. ప్రెస్ క్లబ్ సమస్యలు పరిష్కరించేందుకు అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. ఈ ఎన్నిక సీనియర్ జర్నలిస్టు కొప్పులగంగాధర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘటన

- చద్మల్ తండాలో కర్రలతో దాడులు:
- పలువురికి తీవ్ర గాయాలు

కామారెడ్డి /జూన్ 2/(జన సంఘర్షణ)





మంగళవారం ఎల్లారెడ్డి సెగ్మెంట్ గాంధారి మండలం చద్మాల్ తండాలో ఎకరం స్థలం కోసం బెయిల్ సింగ్, జగదిష్ అనే ఇద్దరి మధ్య భూవివాదం చెలరేగింది. బెయిల్ సింగ్ కొడుకు పెళ్ళికి పందిరి వేస్తుండగా, పందిరి గుంజల విషయంలో గొడవ మొదలైంది. ఇరువర్గాలు కర్రలతో ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో పలువురి తలలు పగిలి గాయపడ్డారు. గాంధారి పోలీసులు కేసు నమోదు చేసి గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఐదుగురు ప్రమాణస్వీకారం

**◆ సుప్రీంకోర్టులో 39 మంది న్యాయమూర్తులు**



హైదరాబాద్/జూన్ 2/(జన సంఘర్షణ)

సుప్రీంకోర్టులో కేసుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు ఆధారంగా మరో ఐదుగురు న్యాయమూర్తులను నియమించారు. మంగళవారం ఐదుగురు సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేయించిన సిజే సూర్యకాంతరావు. వీరి చేరికతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 39కి పెరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని పోలిన కేకు ను కట్ చేయడం అనుచితం ..

**◆ కట్ చేసి తినడం వల్ల పతాక గౌరవానికి భంగం**



భారతదేశం/హైదరాబాద్ /జూన్ 2/( జన సంఘర్షణ)

జాతీయ పతాక గౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పరిగణించబడే అవకాశం ఉంది. భారతదేశంలో జాతీయ పతాక గౌరవాన్ని కాపాడేందుకు ప్రివెంటేషన్ ఆఫ్ ఇంసల్ట్స్ టు నేషనల్ యాక్టు, 1971 ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా అమలులో ఉంది. జాతీయ పతాకాన్ని అవమానించడం, ధ్వంసం చేయడం, అపవిత్రం చేయడం లేదా గౌరవానికి భంగం కలిగించే విధంగా ఉపయోగించడం చట్టవిరుద్ధం. కేకుపై కేవలం కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగులు ఉండటం ఒక విషయం; కానీ అది స్పష్టంగా భారత జాతీయ పతాక రూపంలో ఉండి, దానిని కట్ చేసి తినడం వల్ల పతాక గౌరవానికి భంగం కలిగిందని భావించే అవకాశం ఉంటుంది. అందువల్ల ఇటువంటి చర్యలను నివారించడం మంచిది. అయితే, ఏదైనా సంఘటనపై చట్టపరమైన చర్య తీసుకోవాలంటే, దాని పరిస్థితులు, ఉద్దేశ్యం సంఘటన యొక్క పూర్తి వివరాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తారు. సారాంశంగా జాతీయ పతాకాన్ని పోలిన కేకును కట్ చేయడం అనుచితం. పతాక గౌరవానికి భంగం కలిగిందని నిర్ధారణ అయితే చట్టపరమైన సమస్యలు తలెత్తవచ్చు. జాతీయ చిహ్నాల పట్ల గౌరవాన్ని పాటించడం ఉత్తమం.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ ఆరేకపూడి గాంధీ ఆధ్వర్యంలో క్యాంప్ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తదనతరం నాయకులతోపాటు జాతీయ గీతాన్ని ఆలపించి, అమరవీరుల త్యాగాలను గుర్తుచేసికోవడం జరిగింది. కోటి ఆశలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని విధాల అభివృద్ధి పదంలో ముందువరుసలో నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత, ఇబ్రహీం,మరేళ్ల శ్రీనివాస్, బోయ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు



ఇల్లందు జూన్ 2 (జన సంఘర్షణ)

**గ్రామ పంచాయతీలో జాతీయ జెండా ఆవిష్కరణ**

విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు గారు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.

**మహనీయులకు ఘన నివాళులు**

ఈ వేడుకల్లో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు దేశ స్వాతంత్ర్యం కోసం, రాజ్యాంగ రూపకల్పన కోసం కృషి చేసిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్తలను, అమరవీరులను ఈ సందర్భంగా గ్రామ శ్రేణులు భక్తిశ్రద్ధలతో స్మరించుకున్నాయి.

**సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు భావోద్వేగ ప్రసంగం**

ఈ సందర్భంగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల కల సాకారమైన ఈ పవిత్రమైన రోజున, మొదటిసారిగా ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేయడం తనకు ఎంతో సంతోషాన్ని, గర్వాన్ని కలిగించిందని భావోద్వేగానికి లోనయ్యారు. తనకు ఈ గొప్ప అవకాశాన్ని ఇచ్చిన విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీ ప్రజలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎంతో మంది సుదీర్ఘ పోరాట ఫలితంగా, దాదాపు 1200 మంది అమరవీరుల ప్రాణ త్యాగాల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆయన గుర్తుచేశారు.

**పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు, సిబ్బంది**

ఈ సంబరాల్లో విజయలక్ష్మి నగర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ గారు, ఉప సర్పంచ్ గారు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆశయాలు నెరవేరాయా...?

**◆ తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ.**

హైదరాబాద్ సిటీ, కూకట్ పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ ):

తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాకుండా ఆంధ్ర, తెలంగాణను కలిపి ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పాటు చేసి ఆంధ్ర రాజకీయ నాయకులు తెలివిగా తెలంగాణ భూములను, ఆర్థిక వనరులను, నీళ్లను, నిధులను, ఉద్యోగాలను దోచుకోవడం మొదలుపెట్టారు. అది ఎంతలా అంటే యావత్ తెలంగాణనే శాసించేలా. దీంతో తెలంగాణలో పనిలేక ప్రజలు, భూములు లేక రైతులు, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఇలా యావత్ తెలంగాణ నిత్యం ఆకలితో, ఆత్మహత్యలతో అల్లాడుతూ ఉన్న భూమిని అమ్ముకొని, వలసలు పోయి కూలి పని చేసుకునే స్థితికి తీసుకొచ్చారు. పైగా తెలంగాణలో అన్ని ఉద్యోగాలలో ఆంధ్రావాళ్లే తిష్ఠ వేసి పెత్తనం చెలాయిస్తుంటే, తెలంగాణలో చదువుకున్న యువత నిరుద్యోగులుగా మారుతున్న తీరును చూసి తట్టుకోలేక "మా ఉద్యోగాలు మాకే కావాలంటూ" నిరుద్యోగులతో మొదలైన 'ముల్కీ ఉద్యమం' నుంచి 1969 తొలి దశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వచ్చి, 369 మంది అమరులయ్యారు. ఆ ఉద్యమరూపం ఎటు దారితీస్తుందోననే భయం ఒక్కసారిగా ఆంధ్ర పెత్తందారి పాలకులలో మొదలయ్యింది. దాంతో తెలంగాణ నాయకులకు పదవులను, డబ్బులను ఆశ చూపి, ఆ ఉద్యమాన్ని కుట్రలతో కూడుకున్న ఒప్పందాలతో ఆంధ్ర పాలకులు బలితీసుకున్నారు. తొలి దశ ఉద్యమ లోపాలను సవరించుకుంటూ 'నీళ్లు, నిధులు, నియమాకాల' కోసం మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభం కావడానికి ఎంతో సమయం పట్టలేదు. అన్ని రంగాల ప్రజలకు చేరువవుతూ అందరి సంపూర్ణ మద్దతుతో బలమైన సైద్ధాంతిక పునాదులతో ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఉద్యమ దశ-దిశను నిర్దేశించారు. ఆ ఉద్యమం ప్రజల నుంచి స్వచ్ఛందంగా రావడంతో ఆంధ్ర పాలకుల రాజకీయ ఎత్తుగడలు, కుట్రలు, కుతంత్రాలు, డబ్బు, పదవులు, బలం, బలగం ఏవీ పనిచేయలేదు. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ యూనివర్సిటీలు ఉద్యమాలకు అడ్డాగా మారి మొత్తం తెలంగాణ ప్రజలకు అన్ని యూనివర్సిటీల విద్యార్థి ఉద్యమకారులు అండగా నిలబడ్డారు. ఈ పోరాటంలో దాదాపు 1,200 మందికి పైగా విద్యార్థులు అమరులైనా చెక్కుచెదరని ధైర్యంతో తెలంగాణ సాధించే వరకు విద్యార్థి లోకం పోరాడుతూనే ఉంది. అనేక మంది కళాకారులను ఐక్యం చేస్తూ గద్దర్ సాగించిన సాంస్కృతిక ఉద్యమం యావత్ తెలంగాణ బిడ్డలను కదిలించి గల్లీ నుంచి ఢిల్లీ వరకు తన ఆటపాటలతో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ పాడిన పాటలు ప్రజల గుండెలను రగిలించాయి. రాస్తారోకో, వంటావార్పు, రైల్ రోకో, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్, ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన విద్యార్థుల సింహగర్జన సభలు తెలంగాణ ఉద్యమ చరిత్రలో నిలిచిపోయే ప్రధాన ఘట్టాలు. ఈ ఉద్యమంలో తమవంతు పాత్ర నిర్వహించాలని రైతులు, నిరుద్యోగులు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, లాయర్లు, డాక్టర్లు, పోలీసులు సైతం తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారు. అనేక కుల సంఘాలు, ప్రజాసంఘాలు, మహిళా సంఘాలు ఎవరికి వారే స్వతంత్ర జేఏసీలుగా ఏర్పాటు చేసుకొని సొంత డబ్బులతో ఉద్యమాన్ని నడిపించారు. నడక నేర్చిన పిల్లగాండ్ల నుంచి పండు ముసలి వరకు తెలంగాణ



ఉద్యమాన్ని తమ భుజస్కందాలపై మోస్తూ ఆంధ్ర పాలకుల నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు.తెలంగాణ కోసం అనేకమంది విద్యార్థులు అమరులుగా మారడాన్ని చూసి, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, అప్పటి యూపీఏ ప్రభుత్వం చలించి పార్లమెంటును దిగ్బంధం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లును ఆమోదించారు. దీంతో 2014 జూన్ 2 తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. ఈ ఉద్యమాన్ని ప్రతిసారి సజీవంగా నిలబెడుతూ విజయతీరాలకు చేర్చడంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఉద్యమకారుల పాత్ర ప్రముఖమైనది. ఈ శతాబ్దపు అతిపెద్ద ఉద్యమంగా తెలంగాణ ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అలాంటి అమరవీరుల చరిత్రను ముందు తరాలకు చెప్పడం బుద్ధిజీవులుగా మన బాధ్యత. ఈ ఉద్యమ స్ఫూర్తితో ఎప్పటికీ అన్యాయాన్ని, దోపిడీని, అణిచివేతలను, నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉండాలి. తెలంగాణ చరిత్రను, అస్తిత్వాన్ని ఎవరెంత కించపరచినా, హేళన చేసినా అది చెరిగిపోయేది కాదు.

తెలంగాణ ఏర్పడి పన్నెండు సంవత్సరాలు గడుస్తున్నా 'నీళ్లు, నిధులు, నియమాకాల' విషయంలో ఇంకా వెనుకబడే ఉన్నాం. వాటిని సాధించుకోవడంలో ఆనాటి పోరాట స్ఫూర్తి పాలకులలో, నాయకులలో లేదు. దాన్ని ప్రశ్నించే ఉద్యమ గొంతులు కూడా ఎందుకో తడబడుతున్నాయి. నిరుద్యోగులు, రైతులు, ఉద్యమకారులు, విద్యార్థులు ఇంకా నిరాశతోనే ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోంది. దీన్ని పాలకులు గమనించి భవిష్యత్తులో రాబోయే పెను ఉద్యమాల ప్రమాదాన్ని నివారించి 'ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ఆశయాలను' నెరవేర్చాల్సిన అవసరం ఉంది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన చర్ల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్

**◆ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జూన్ 02(జనసంఘర్షణ ):

చర్ల పార్టీ కార్యాలయం నందు నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతదేశ జాతీయ జెండా ను ఆవిష్కరించిన దొడ్డి తాతారావు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 2001 లో కెసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ప్రారంభించి 13 సంవత్సరాలు తెలంగాణ కోసం పోరాటం చేసి 2014 జూన్ 2 న తెలంగాణ తెలంగాణ వచ్చింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం సాదించిన కెసిఆర్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రన్ని అభివృద్ధి లో దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. రైతు బంధు,రైతు బీమా, మిషన్ కాకతీయ,24 గంటలు కరెంటు ఇచ్చి రైతులను రాజులను చేసాడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీళ్లు ఇచ్చి ప్రజల మంచి నీటి సమస్యను తీర్చాడు 2 వందలు పెన్షనర్ల 2 వేలు చేసి 57 సంవత్సరాలు నిండిన వారికి వికలాంగులకు వితంతువులకు ఒంటరి మహిళలకు బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకునాడు కళ్యాణ్ లక్ష్మి ద్వారా కెటిఆర్ కిట్టు ద్వారా ఆడపడుచులను దళిత బంధు ద్వారా దళితులను బిసి బంధు ద్వారా బిసిలను ఆదుకునాడు 4 లక్షల 50 వేల ఎకరాల పోడు భూముల గిరిజనులకు ఇచ్చి గిరిజనులను ఆదుకునాడు,26 మెడికల్ కళాశాలలు కట్టించారు,వందల గురుకుల పాఠశాలలు కట్టించి, విద్యార్థులకు 10 జిల్లాలను 33 జిల్లాలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. ఎన్నో పోరాటాల తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని. ఇప్పుడు కాంగ్రెసు పరిపాలనలో అభివృద్ధి లేక రైతులు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, రాష్ట్రంలో ప్రజలందరూ కెసిఆర్ రావాలి మన జీవితాలు బాగుపడతారని ప్రజలు కోరుతున్నారు, 2028 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలిపించి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని తెలియజేస్తున్నాను, నాలుగు దశాబ్దాలకుపైగా పోరాట పలితమే ఇప్పుడున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పాడింది. తెలంగాణ సాధనకోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయని,ఈ పోరాటంలో ఎందరో



విద్యార్థులు ప్రాణత్యాగాలు చేసారని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, పంజా రాజు,కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయ్,గోరింట్ల వెంకటేశ్వరావు, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి,బత్తుల వీరన్న, కుంజా కమల, బేతంచెర్ల నర్సవేణి, పాసిగంటి సంధ్య, దుబ్బ సమ్మయ్య, ఏడ్ల రాందాస్, ఆంబోజి సతీష్, సంతపురి సతీష్, పాశిగంటి సంతోష్, గాదంశెట్టి కిషోర్, ఎర్రవుల ప్రేమ్, సృజన్, కుక్కడప్పు సాయి,గంపల రమేష్, గుమ్మల నరేంద్ర,బట్ట కొమరయ్య సాంబశివరావు,చేన్ను మల్ల వంశి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మళ్లీ సీఎం చేసేందుకు మిలిటెంట్ ఉద్యమాలు చేయాలి

**◆ వనమా రాఘవేందర్ పిలుపు**

కొత్తగూడెం జూన్ 2 (జన సంఘర్షణ)



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సుజాతనగర్ ఏరియాలోని వేపలగడ్డ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ కొత్తగూడెం ఇంచార్జి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు రవిచంద్ర మార్గదర్శకత్వంలో వనమా రాఘవేందర్ వేపలగడ్డలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులంతా మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోట్లాది ప్రజల ఆకాంక్షలు, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, వందలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రమని గుర్తుచేశారు. కేసీఆర్ అచంచల నాయకత్వం, దీక్ష, దూరదృష్టి కారణంగానే ఆరు దశాబ్దాల కల సాకారమై తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, ఉద్యమంలో ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని స్పష్టం చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో కేసీఆర్ ఎంతో కష్టపడి నిర్మించిన బంగారు తెలంగాణను నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాశనం చేస్తోందని ఆరోపించారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దించి, బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే మన లక్ష్యం కావాలన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి ఒక్క కేసీఆర్ గారి నాయకత్వంతోనే సాధ్యమవుతుందని వనమా రాఘవేందర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ భారీ ఆవిర్భావ వేడుకల ప్రదర్శనలో బీఆర్ఎస్ సుజాతనగర్ మండల నాయకులు లావుడ్యా సత్యనారాయణ, పెద్దమల్ల నరేందర్, చింతలపూడి జగన్, తులసి రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, గురువారెడ్డి, బూరుగు ఇస్తరయ్య, చెల్ది రవి, మాలోతు కుమార్ బనిగిరి, మాసిన శ్రీకాంత్, అలవాల్ కార్తిక్, గాజుల కృష్ణ, నవీన్, సాజిత్, రహీం, నిర్మలా ఖధీర్, రాజు, వెంకటేష్, అమన్, మండే చంటి, భూక్యా నగేష్, బానోత్ లక్ష్మణ్, బండి అమృతరావు, చంద్రగిరి రామారావు, బానోత్ బుల్లోడు లక్ష్మ, రాజేష్, ప్రసాద్, ఈసం కుమార్, కసనబోయిన రాజయ్య, కసనబోయిన నరసింహ, రాము, నాగరాజు, శీను, సంతోష్, వినయ్, మల్లేష్, చింటు, వెంకన్న, రవి, మహేష్, చందు, ప్రశాంత్, వెంకటేశ్వర్లు తదితర ముఖ్య నాయకులు, గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
బుధవారం 03 జూన్ 2026

# రాజేష్ నాయక్ అక్రమ అరెస్ట్ దుర్మార్గం

- బీఆర్ఎస్ నేత లావుడ్యా సత్యనారాయణ నాయక్
- అక్రమ అరెస్టులతో ఉద్యమాలను అణచలేరు: లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరిక
- గిరిజనుల పోరాటానికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు: లావుడ్యా సత్యనారాయణ నాయక్
- గిరిజన నేతల నిర్బంధంపై మండిపడ్డ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ నాయక్

కొత్తగూడెం జూన్ 2 (జన సంఘర్షణ)

సింగరేణి గనుల ప్రభావిత గ్రామాల సమస్యలపై శాంతియుతంగా మహా ధర్నా చేపట్టాలనుకున్న లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ వారి బృందాన్ని ముందస్తుగా అక్రమ అరెస్ట్ చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కొత్తగూడెం పోలీస్ యంత్రాంగం నిరంకుశంగా వ్యవహరించి, సోమవారం సాయంత్రమే వారిని అరెస్ట్ చేసి సుజాతనగర్ పోలీస్ స్టేషన్‌లో 24 గంటల పాటు అక్రమంగా నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ తప్పుపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ.. సింగరేణి భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ గనుల ప్రభావిత గ్రామాల అభివృద్ధి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, పర్యావరణ పరిరక్షణ వంటి న్యాయమైన అంశాలపై కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు జూన్ 2న శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు కూడా గిరిజన నాయకులకు లేదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా చేయడానికి ప్రయత్నించిన గిరిజన నేతలను ఇలా పోలీస్ స్టేషన్లలో పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామ్య విధానాలకు అద్దం పడుతోందని మండిపడ్డారు. ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం పోలీసులను అడ్డం పెట్టుకుని ఇలాంటి అక్రమ అరెస్టులతో, లాఠీలు, తూటాలతో గిరిజనుల ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే ఊరుకునేది లేదని లావుడ్యా సత్యనారాయణ నాయక్ హెచ్చరించారు. నిర్బంధాలు ఎక్కువైతే గనుల ప్రభావిత గ్రామాల ప్రజలంతా ఏకమై నేరుగా సింగరేణి హెడ్ ఆఫీస్‌ను ముట్టడించేందుకు వెనుకాడరని, అప్పుడు వచ్చే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. గిరిజన హక్కుల కోసం, సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం లంబాడి హక్కుల పోరాట సమితి, ఎస్టీ సంఘాల ఐక్య వేదిక చేసే ప్రతి పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ అన్నివేళలా పూర్తిగా అండగా



ఉంటుందని లావుడ్యా సత్యనారాయణ నాయక్ భరోసా ఇచ్చారు. అక్రమంగా నిర్బంధించిన రాజేష్ నాయక్ బృందానికి బీఆర్ఎస్ సుజాతనగర్ మండల కమిటీ తరఫున ఆయన పూర్తి మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలియజేశారు. సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ నిరసన, మద్దతు కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్‌తో పాటు పార్టీ ముఖ్య నాయకులు చింతలపూడి జగన్, బూరుగు ఇస్తారయ్య, మండే చంటి, మాచిని శ్రీకాంత్, పులి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా గళం విప్పారు.

# మహబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- జాతీయ జెండాను ఆవిష్కరించిన జైలర్ శ్రీనివాసరావు
- మహబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు: పాల్గొన్న సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు

మహబూబాబాద్ జూన్ 2 (జన సంఘర్షణ)

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సబ్ జైల్ ప్రాంగణంలో 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా జైలు అధికారులు, సిబ్బందితో పాటు సామాజిక బాధ్యతతో సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు ప్రత్యేక అతిథిగా పాల్గొని ముఖ్యాంశాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు సమక్షంలో జైలు సిబ్బంది, ఖైదీలు అంతా కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం జైలర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాట ఫలితంగా, ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత నేడు ప్రతి ఒక్కరిపైనా ఉందని, ఈ ఆశయ సాధనలో సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు లాంటి సామాజిక శక్తుల మద్దతు ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా





సమాజంలో నేర, అవినీతి రహిత వాతావరణం ఏర్పడాలంటే యువత సన్మార్గంలో పయనించాలని జైలర్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణలోని జెన్ జెడ్ యువశక్తి కేవలం తమ హక్కుల కోసమే కాకుండా, దేశం పట్ల తమకున్న బాధ్యతలను కూడా గుర్తెరిగేలా సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు రావాలని ఆకాంక్షించారు. రాజ్యాంగానికి లోబడి మనం చేసే ప్రతి మంచి పని మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని, జైల్లో ఉన్న విచారణ ఖైదీలు కూడా శిక్షా కాలంలో పరివర్తన చెంది, బయటకు వెళ్ళాక గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని హితవు పలికారు. ఈ మార్పు కోసం జైలు యంత్రాంగంతో పాటు సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు వంటి వారు అందించే సామాజిక ప్రోత్సాహం ఎంతో విలువైనదన్నారు. నవసమాజ నిర్మాణమే తెలంగాణ అమరవీరులకు మనమిచ్చే నిజమైన గౌరవమని, ఖైదీలలో మానసిక పరివర్తన తెచ్చేందుకు సిటిజన్ ఫోరం ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జైలర్ శ్రీనివాసరావుతో కలిసి ఆయన విచారణ ఖైదీలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో జైలు సిబ్బంది మహ్మద్ ఖలీల్, చాంద్ పాషా, మోటపోతుల వీరన్న, చీర వెంకన్న, రామాంజనేయులు, శ్రీనివాస్, ఎన్. సురేష్, శ్రీరాములు, స్వరూపలతో పాటు విచారణ ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం ఖైదీల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపింది. మహబూబాబాద్ సబ్ జైల్లో సంస్కరణలు, ఖైదీల సంక్షేమం కోసం జైలు అధికార యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను, అలాగే ఈ వేడుక విజయవంతానికి సహకరించిన సిటిజన్ ఫోరం జిల్లా కోఆర్డినేటర్ శంతన్ రామరాజును, సిబ్బందిని పలువురు అభినందించారు.

# తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బేరి రామచంద్ర యాదవ్

- సామాజిక తెలంగాణ సాధనకు ఉద్యమిద్దాం..

హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ఆద్యులు జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ మొత్తం ప్రజలు జాతీయ జెండా ఎగురవేసి సంతోషం పంచుకున్నారు. బేరి రామచంద్ర యాదవ్ మిత్ర బృందం జయశంకర్ ప్రాంగణం రైల్వే స్టేషన్ లింగంపల్లి దగ్గరలో జెండా ఆవిష్కరణ చేసి జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి జయశంకర్ ఆశయాలను సాధిస్తామని, జై తెలంగాణ, జై తెలంగాణ నినాదాలతో పాల్గొని ఉత్సవం జరుపుకున్నారు. ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. సోనియాగాంధీ దయవల్ల తెలంగాణ తొలి దశ.. మలిదశ ఉద్యమానంతరం మనం తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందటానికి ప్రభుత్వాలు కృషి చేయాలని, అదే విధంగా విద్య ఉద్యోగం, వైద్యం ఉచితంగా కేజీ టు పీజీ అని కెసిఆర్ నినాదం, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత విద్య ఉచిత వైద్యం సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చాలని సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని సభాముఖంగా విన్నవించడం జరిగింది. కామారెడ్డి డిక్లరేషన్ బీసీలకు



42 శాతం, మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఆర్కే సాయన్న ముదిరాజ్ తెలంగాణ ప్రజలకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన సందేశంలో తెలంగాణ పేదరికంలో మగ్గిన రాష్ట్రమని నిజాం నుండి బ్రిటిష్ వాళ్ళు, వచ్చిన నాయకులు న్యాయం చేయలేదన్నారు. పేదరికం పోలేదు ఇప్పుడు కూడా ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. పేదలకు ఆర్థిక సాంఘిక సామాజిక తెలంగాణ న్యాయం పొందే వరకు పోరాటం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం మీరు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. తదనంతరం శేరిలింగంపల్లిలో సీనియర్ సిటిజన్స్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకుని జెండా ఎగురవేసి సమావేశం ఏర్పాటు చేసుకొని సాంస్కృతిక, మిగతా కార్యక్రమాలు నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన ప్రోగ్రాంలో పాల్గొని బేరి రామచంద్ర యాదవ్ ప్రసంగిస్తూ సీనియర్ సిటిజన్ లు అందరూ ఐకమత్యంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ఈ ఆఖరి జీవితంలో సంతోషంగా జీవించాలని కోరుతూ ఏదైనా సమస్య వచ్చిన మేము కూడా మానవత్వం దృక్పథంతో మీకు సహాయకారిగా ఉంటామని తెలిపారు. బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ తన సందేశంలో ఆఖరి ఘడియల్లో ఉన్న వృద్ధులు తమ యొక్క సంఘాలు ఏర్పాటు చేసుకొని ముఖ్యంగా శేరిలింగంపల్లిలో హైటెక్ సిటీ దగ్గర ఉన్నందున పట్టణ కల్చర్ లో కొన్ని విధాల మనకు పిల్లల సహా కారం లభించకపోవడం, మిగతా ఎవరైనా సహకరించకపోవచ్చు ప్రభుత్వ సహకారం తీసుకొని మిగతా మిత్రుల సీనియర్ సిటిజన్స్ సహాయ సహకారాలతో అందరు కలిసి మెలిసి బ్రతకాలని దేహంలోని 168 అవయవములను కదలికలు చేస్తూ వ్యాయామం నడక చేస్తూ ఆనందంగా సంతోషంగా జీవించాలన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న వారిలో బేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఆర్కే సాయన్న ముదిరాజ్, యువజన సంఘం అధ్యక్షులు అందేల కుమార్ యాదవ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి మల్లికార్జున్ శర్మ, గోవింద్ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, బాలరాజ్, గోవింద్, బ్యాండ్ రమేష్, మేదరి మహేంద్ర సంఘం కిరణ్, నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల రవీందర్, కోశాధికారి బీరకోట శేఖర్, మంగలి పరశురాం, మంగలి నరేష్, ముదిరాజ్ సంఘం శేర్లింగంపల్లి మనోజ్ ముదిరాజ్ , కృష్ణ గౌడ్,పెద్దలు యువజన నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# టాక్లి గ్రామంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టాక్లి/జూన్ 2/(జన సంఘర్షణ



టాక్లి గ్రామ సర్పంచ్ మగరే పద్మావతి సాయికిరణ్ ముందుగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి, జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాంబ్లే సురేఖ జ్యోతిపాల్, వార్డు సభ్యులు,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగా ప్రసాద్, విద్యార్థులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గోన్నడం జరిగింది.

# గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్ల వ్యవహారంపై డీఎస్పీ, సీఐలకు ఫిర్యాదు

భద్రాచలం,జూన్ 02(జనసంఘర్షణ ):




భద్రాచలం ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, బలవంతపు వసూళ్లు, ప్రజలను బెదిరిస్తున్న ఘటనలపై సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సంతోష్ ఆధ్వర్యంలో నేడు భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్ కి, భద్రాచలం సీఐ నాగరాజు కి ఫిర్యాదు పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కుంజా సంతోష్ మాట్లాడుతూ.. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి పవిత్ర క్షేత్రమని, ఈ ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న అంశాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందన్నారు. ఈ వ్యవహారాల వెనుక ఉన్న వ్యక్తులు, ముఠాలు, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పోలీసు అధికారులను కోరినట్లు తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతలు, భద్రాచలం క్షేత్ర గౌరవాన్ని పరిరక్షించే దిశగా పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంజా ధర్మా, నిడదవోలు నాగబాబు, ముత్యాల శ్రీనివాస్, బోడ సత్యనారాయణ, సవలం వంశీ, ధర్మ జాగరణ – గోరక్షక సభ్యులు సుబ్రమణ్యం, సిద్ధార్థ, పృథ్వీ, పూర్ణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతలారా.... ఇదేం పని

- కేక్ రూపంలో..జాతీయ జెండాను అవమాన పరుస్తారా?

వర్ని/జూన్ 2/(జన సంఘర్షణ)



జాతీయ పతాకాన్ని ఏ రూపంలో కూడా అవమానపరిస్తే అది చట్టరీత్యా నేరం. జాతీయ పతాకాన్ని రోడ్డుపై పడేయడం, చించి వేయడం, లాంటి పనులకు పాల్పడితే వారిపై పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుంది. జాతీయ పతాకన్ని ఏవిధంగా గౌరవించాల్లో మనకు రాజ్యాంగం చెపుతుంది. రాజ్యాంగానికి వ్యతిరేకంగా జాతీయ పతాకాన్ని అవమానపరిచే విధంగా చేస్తే ఇది నేరం కింద పరిగణించవచ్చు. ఇది ఇలా ఉండగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ, బారాస, భాజపా పార్టీలు జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కానీ నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా అక్కడ కాంగ్రెస్ నేతలు జాతీయ పతాకం రూపంలో కేక్ తయారు చేసి జాతీయ పతాకం విధంగా ఉన్న కేకు ను కట్ చేసుకుని తిని సంబరాలు జరుపుకున్నారు. జాతీయ పతాకాన్ని గుర్తించే విధంగా తయారుచేసిన కేకు ఈ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా కట్ చేయడం పద్ధతి కాదు అంటూ కొంతమంది అధికారులు వెల్లడిస్తున్నారు. వారు తెలిసి చేశారా? తెలియక చేశారా? అన్న విషయం పక్కన పెడితే, జాతీయ పతాకాన్ని ఏ విధంగా గౌరవించాలని చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు తెలుసు. అలాంటిది మార్కెట్ కమిటీ లో కాంగ్రెస్ నేతలు జాతీయ పతాకాన్ని రూపంలో కేక్ తయారు చేసుకొచ్చి దానిని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కట్ చేయడం పట్ల పలువురు వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

# ఏర్గట్ల: చీతా ఫోర్స్ మెరుపు దాడి

నిజామాబాద్/జూన్ 2/(జన సంఘర్షణ)



ఏర్గట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని తడపాకల్ పెద్ద వాగులో సోమవారం చీతా ఫోర్స్ సిబ్బంది మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా ఇసుక తోవ్వుతున్న ఒక జెసిపి యంత్రంతో పాటు నాలుగు ట్రాక్టర్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు, పోలీస్ కమిషనర్ సిపి సై చైతన్య ఆదేశాల మేరకు సీసీఎస్ ,ఏసిపి, ఇన్చార్జ్ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు.

# ఇల్లందులో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
- అమరవీరుల త్యాగాల పునాదులపైనే తెలంగాణ: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్
- కేసీఆర్ పట్టుదలే స్వరాష్ట్రానికి దిక్సూచి: ఇంచార్జ్ హరిప్రియ నాయక్
- తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి నెట్టారు.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరిప్రియ మండిపాటు
- ఇల్లందులో ఘనంగా తెలంగాణ తల్లికి నివాళులు.. కదం తొక్కిన బీ=ఆా శ్రేణులు
- కేసీఆర్ చేతిలోనే తెలంగాణ క్షేమం: మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్
- 14 ఏండ్ల ఉద్యమ తపస్సుతోనే స్వరాష్ట్ర సాకారం: హరిప్రియ నాయక్
- రైతులు, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుంది: మాజీ ఎమ్మెల్యే హరిప్రియ





ఇల్లందు జూన్ 2 (జన సంఘర్షణ)

**ఇల్లందులో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ బాణోత్ హరిప్రియ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల మహిళా, యూత్ విభాగాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జాతీయ, పార్టీ పతాకాల ఆవిష్కరణ**

కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అందరితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు సిలివేరి సత్యనారాయణ, దేవిలాల్ నాయక్, హరి గోపాల్ శర్మ, హరిప్రసాద్ యాదవ్‌లతో కలిసి పార్టీ కార్యాలయ ప్రాంగణంలో బి ఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

**కరెంట్ ఆఫీస్, జగదాంబ సెంటర్లలో నివాళులు**

అనంతరం ఇల్లందు మండల కేంద్రమైన కరెంట్ ఆఫీస్ సెంటర్ వద్ద మాజీ జెడ్పీటీసీ శీలం రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని, అక్కడ కూడా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత జగదాంబ సెంటర్ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పట్టణ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ జె.కె. శ్రీను, మహిళా విభాగం, యూత్ విభాగం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమ అమరవీరులకు, ప్రాణత్యాగం చేసిన విద్యార్థులకు ఈ సందర్భంగా జోహార్లు అర్పించారు.

**కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు దిక్సూచి**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను విస్మరించిన ఏ జాతికీ భవిష్యత్తు ఉండదని, ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ ఊరికే రాలేదని గుర్తుచేశారు. దీని వెనుక అధినేత కేసీఆర్ గారి 14 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ తపస్సు ఉందన్నారు. పరాయి పాలకుల గుండెల్లో సింహగర్జన చేసి, ఢిల్లీ పీఠం మెడలు వంచి స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన కేసీఆర్ పట్టుదల రాబోయే తరాలకు దిక్సూచి అని కొనియాడారు.

**పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఎంత క్షేమమో.. కేసీఆర్ చేతిలో తెలంగాణ అంతే క్షేమం**

తెలంగాణను సాధించిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీకి, కేసీఆర్ కే దక్కుతుందని హరిప్రియ నాయక్ స్పష్టం చేశారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను పదేళ్లపాటు ఇష్టపడి అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. "పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఎంత క్షేమంగా ఉంటుందో, తెచ్చిన తెలంగాణ కేసీఆర్ చేతిలో అంతే క్షేమంగా ఉంటుంది" అని ఆమె వ్యాఖ్యానించారు. బి ఆర్ ఎస్ పాలనలో సాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తుచేశారు.

**ప్రజల పక్షాన బి ఆర్ ఎస్ నిరంతర పోరాటం**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, సస్యశ్యామలమైన తెలంగాణను మళ్లీ 50 ఏళ్లు వెనక్కి నెట్టిందని హరిప్రియ నాయక్ విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు, రాష్ట్ర ప్రయోజనాల కోసం బి ఆర్ ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన, రైతుల పక్షాన ఉండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల పరిధిలోని బి ఆర్ ఎస్ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలపై చీతా ఫోర్స్ మెరుపు దాడి



నిజామబాద్ /జూన్ 2/(జన సంఘర్షణ)

జిల్లాలో చీతా ఫోర్స్ దూకుడు ప్రదర్శిస్తోంది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేలా మెరుపు దాడులు చేస్తోంది

నిజామాబాద్అర్బన్: జిల్లాలో చీతా ఫోర్స్ దూకుడు ప్రదర్శిస్తోంది. అక్రమార్కులకు అడ్డుకట్ట వేసేలా మెరుపు దాడులు చేస్తోంది. తాజాగా కమ్మర్‌పల్లి మండలం, బషీరాబాద్ శివారులో గల కాడి చెరువు వద్ద అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం అక్కడ అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న కార్యకలాపాలను గుర్తించింది.

**ఐదు ట్రాక్టర్ల స్వాధీనం....**

తనిఖీల సందర్భంగా మొరం తవ్వకాల కోసం వినియోగిస్తున్న ఒక జేసీబీ, మొరాన్ని రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చట్టపరమైన చర్యల నిమిత్తం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్?హెచ్?వోకు అప్పగించారు.

**కఠిన చర్యలు తప్పవు.....**

ఈసందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ మొరం, ఇసుక, మట్టి తవ్వకాలు మరియు రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

## సకలజనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది

- టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ):




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కమ్మ కార్పొరేషన్ చైర్మన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయినపల్లి బాలానగర్ మూసాపేట అల్లాపూర్ లలో ఆయన ముఖ్యఅతిథిగా పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకలజనుల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకోవడం దాచుకోవటం తరహాలో పాలన సాగిందని రమేష్ ధ్వజమెత్తారు .సంక్షేమ ఫలాలు అందరికీ అందాలని అభివృద్ధి సంక్షేమమే ప్రధాన అజెండాగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ముఖ్యంగా మహిళా స్వయం సహాయక గ్రూపుల ద్వారా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ఉద్దేశంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు బస్సుల కేటాయింపు చేస్తున్నామన్నారు .ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మిస్తున్నామన్నారు. సన్న బియ్యం ఇవ్వడం ద్వారా నాణ్యమైన ఆహారం అందజేస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ చేసామని బోనస్ ఇచ్చామని అన్నారు. విదేశీ పెట్టుబడులు తేవడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అద్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలుఔ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు,మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు,సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ మండల కేంద్రంలో పాలుచోట్ల ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు








పోతంగల్/జూన్ 2/(జన సంఘర్షణ)

పోతంగల్ మండల పరిధిలో ఎంపీడీవో ఆఫీస్ గ్రామపంచాయతీ కార్యాలయం, మండల రెవిన్యూ ఆఫీస్, హై స్కూల్, రైతు వేదిక, పార్టీ కార్యాలయంలో పోతంగల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో సందీప్, ఎంపీడీవో ఆఫీస్, చందర్ నాయక్, గ్రామపంచాయతీ సర్పంచ్ సంధ్య, వీరి చేతుల మీదగాతెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా. ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, కోటగిరి పోలీస్ సిబ్బంది, పోత్తంగల్ సెక్రెటరీ , ప్రతాప్ ,మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ , పుప్పల శంకర్, బజరంగ్ ,ఉప సర్పంచ్, గులాం నబి, వార్డ్ నెంబర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాజీ ఎంపీపీ గంధపు పవన్ మాజీ ఎంపీ టీ సీ కేశవ్ వీరేశం , సూదం ధనరాజ్ , మున్నూర్, రమేష్ సెట్, దిలీప్, మాజీ సర్పంచులు శంకర్, విట్టల్, సశీదాని , జుమ్మా కాన్, హనుమంతు, వీరయ్య , కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది

- త్యాగాల పునాదులపై నిర్మించబడిన తెలంగాణ నేడు ప్రగతి శిఖరాలను అధిరోహిస్తోంది.
- పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ):

తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి పట్టణ మాజీ అధ్యక్ష్యులు శేరి సతీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో కేపిహెచ్బి కాలనీ మొదటి రోడ్ లో గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కారించి, తెలంగాణ కలను సహకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు పీసీసీ సభ్యులు,టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాలు, అనేక మంది చేసిన త్యాగాల ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమ సమయంలో ప్రజలు చూపిన ఐక్యత, పోరాటస్ఫూర్తి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చేందుకు ఇచ్చిన మాటపై నిలబడి, రాజకీయ ఒత్తిళ్లు, ప్రతికూల పరిస్థితులను లెక్కచేయకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ మొక్కవోని దీక్షతో రాష్ట్ర ఏర్పాటుకు కీలక నిర్ణయాలు తీసుకోవడం చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయాయి. 2014 జూన్ 2న ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం పన్నెండేళ్లు పూర్తి చేసుకొని పదమూడవ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న వేళ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, చేపడుతున్న సంక్షేమం ప్రజల్లో కొత్త ఆశలు నింపుతున్నాయి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అందిస్తోంది అన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ రాజ్యం' లక్ష్యంతో సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తూ ప్రజాదరణ పొందుతోంది. మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది.పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గా లకు సామాజిక న్యాయం చేయడంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది.అలాగే, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రజలతో మమేకమై పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల జస్వంత్ రావు, డివిజన్ ల అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్, కృష్ణ రాజ్ పుత్, గ్రేటర్ హైదరాబాద్ మాజీ జనరల్ సెక్రెటరీ రాజేష్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, సభ్యుడు ఫణీంద్ర కుమార్, బాబ్జి కుమార్, రాజు ముదిరాజ్, పొడుగు అప్పారావు, శంకర్ కలికోట, సూరిబాబు, నితీష్ గౌడ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, రామకృష్ణారెడ్డి, కొమ్ము బాబు, మల్లి బాబు, మహిళా నాయకురాలు బండి సుధా, స్వరూప గౌడ్, డివిజన్ అధ్యక్షురాలు పొన్నం రజిత, దారల వనజ, సరోజ, స్వాతి రెడ్డి, కోమలి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టీ కళ్యాణ్, దుర్గాప్రసాద్, భార్గవ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో జాతీయ జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు

హైదరాబాద్ సిటీ, జూన్ 02, (జన సంఘర్షణ):



ఆరు దశాబ్దాల సుదీర్ఘ తెలంగాణ ఉద్యమంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పోరాడిన అమరవీరులకు, ఉద్యమకారులకు, విద్యార్థులకు తెలంగాణ బిడ్డకు నా ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం, చిక్కడపల్లి,వివేక్ నగర్ బస్తీలో జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.కార్యరమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్,దామోదర్, వివిఎస్టి రాజు, సత్తి రెడ్డి, శ్రీనివాస్ యాదవ్,ప్రకాష్ యాదవ్, ఆనంద్ రావు, సత్యేంధర్, నీరజ్, సంయుక్త రాణి పలువురు బిజెపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
బుధవారం
03 జూన్ 2026

## రేపు పోతంగల్ మండల్ కేంద్రంలో మన గ్రామంలో రేపు 03/05/2026 రోజునా జరగబోయే విరాట్ హిందూ సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక

పోతంగల్/జున్2/(జన సంఘర్షణ)



కార్యక్రమాలలో పాల్గొనేవారికి మన హిందూ గ్రంథం భగవద్గీతలాను బహుమతుల రూపంలో ఇవ్వడం జరుగుతుంది. ఈ 50 భగవద్గీత లా దాత సితలే రమేష్ అన్నకి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నభి భాయ్, గ్రామ సర్పంచ్ భర్త హన్మండ్లు ,వార్డ్ మెంబర్లు పంచరెడ్డి అనిల్,సంతోష్ పటేల్, తోకల శేఖర్, గ్రామ యువకులు ఓమన్న పటేల్, రుషికేశ్ ,సాయి కిరణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

- పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు.

హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ):




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కెపిహెచ్బి డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బిలోని ప్రధాన రహదారిలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ఉద్యమకారులు, వీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాణాలకు తెగించి పోరాడారని ఇవన్నీ భావితరాలకు గుర్తు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి,సీనియర్ నాయకులు సురేష్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంజిబాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్,డపిస్ట్)కి ఘన సన్మానం

- శాలువా కప్పి,పూల మొక్కను అందజేసిన అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు).




హైదరాబాద్ సిటీ, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, జూన్ 02, (జన సంఘర్షణ) :
కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ సీనియర్ సిటిజన్ పార్క్ వద్ద తెలంగాణ కళాకారుడు చింతకుంట్ల అనిల్ (సింగర్,డపిస్ట్) తెలంగాణ రాష్ట్ర సాధనలో తన వంతు ఆట,పాటలతో తెలంగాణ ప్రజలను చైతన్య పరుస్తూ, అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వెంకట రామారావు, అంజిబాబు ఫౌండేషన్ ఫౌండర్ అండ్ సీఈవో నాగుల ఆంజనేయులు (అంజిబాబు) ఆధ్వర్యంలో పూల మొక్కను అందజేసి, ఘనంగా శాలువాతో సత్కరించారు.

## ఎందరో మహానుభావుల త్యాగాలు ఉద్యమ స్ఫూర్తి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది

- ఈ రాష్ట్రాన్ని అన్నిరంగంలో అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్/జూన్ 2/(జన సంఘర్షణ)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు.





ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తూ, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



## తెలంగాణ అమర వీరులకు బోధన్ పట్టణంలో సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నివాళులు

- తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అమరుల ఆకాంక్షల సాధనకై పోరాటమే వారికి నిజమైన నివాళులు
- పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమకారులను ప్రక్కన పెట్టిన (టిఆర్ఎస్) బీ ఆర్ ఎస్
- అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ
- బి. మల్లేష్,సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి.

బోధన్/జూన్ 2/(జన సంఘర్షణ

మంగళవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గల తెలంగాణ దీక్ష స్థల్ లో గల తెలంగాణ ఉద్యమ సాధన అమరవీరుల స్థూపం వద్ద సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎం–ఎల్) మాస్ లైన్ ప్రజా పంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఏ ఆకాంక్షల కై కోసం పోరాడారో ఆ ఆకాంక్షలను



అధికారంలోకి వచ్చిన పాలకులు అమలు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడమే గాక ఉద్యమకారులను కూడా గుర్తించలేదని బి. మల్లేష్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇస్తాం పింఛన్లను ఇస్తాం అని దరఖాస్తులను స్వీకరించినప్పటికీ ఇప్పటికీ పురోగతి లేదని అన్నారు. ముఖ్యంగా మౌలిక సమస్యలు అయినటువంటి నిరుద్యోగులకు ఉపాధి కల్పన కై ఉద్యోగాలు, రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించడం, ఉచిత విద్య, వైద్యం లాంటివి కల్పించడంలో కూడా ఆలనాపరమైన అడుగులు ముందుకు పడడం లేదని వీటికై కృషి చేయాలన్నారు. వీటి సాధనకై పోరాటాలు చేయడమే అమరులకు నిజమైన నివాళులు అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పడాల శంకర్, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐ పీకేఎంఎస్) జిల్లా నాయకులు సిహెచ్ రమేష్, టి. దేవయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏ ఐ యు కె ఎస్ ) నాయకులు బి. సాయిలు, డి.పోశెట్టి, గంగారాం, టీ యూ సీ ఐ నాయకులు మక్కయ్య, కాజా, సలీం, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు బి ఆర్ ఎస్ ఆఫీస్‌లో ఆవిర్భావ వేడుకలు: పాల్గొన్న నాయకుడు దానాల వాసు

- కేసీఆర్ ఉద్యమ తపస్సుతోనే స్వరాష్ట్ర సాకారం: బీ=హా నాయకుడు దానాల వాసు
- అమరవీరుల త్యాగాలను గుండెల్లో ఉంచుకోవాలి: ఇల్లందులో దానాల వాసు పిలుపు
- ఇల్లందులో ఘనంగా తెలంగాణ సంబరాలు.. ఉద్యమ స్ఫూర్తిని చాటిన దానాల వాసు

ఇల్లందు జూన్ 02 (జన సంఘర్షణ)

**వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న దానాల వాసు**

ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సంబరాల్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుడు దానాల వాసు గారు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆయన.. తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



**14 ఏళ్ల పోరాటాన్ని గుర్తుచేస్తూ ప్రసంగం**

అనంతరం దానాల వాసు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఊరికే రాలేదని, దీని వెనుక ఎందరో అమరవీరుల త్యాగాలు, విద్యార్థుల బలిదానాలు ఉన్నాయని గుర్తుచేశారు. ముఖ్యంగా బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) నాయకత్వంలో జరిగిన 14 ఏళ్ల సుదీర్ఘ, శాంతియుత ఉద్యమ ఫలితమే నేటి స్వరాష్ట్ర సాకారం అని కొనియాడారు. కేసీఆర్ ప్రాణాలను సైతం పణంగా పెట్టి చేసిన నిరహార దీక్ష ఢిల్లీ పీఠాన్ని కదిలించిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గుండెల్లో ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

**ప్రజల కోసమే నిరంతర ప్రయాణం**

కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుకున్నామని దానాల వాసు స్పష్టం చేశారు. వ్యవసాయం, సంక్షేమం, ఐటీ రంగాల్లో సాధించిన ప్రగతి కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనమన్నారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ ఆత్మగౌరవాన్ని, ప్రజల హక్కులను కాపాడటంలో బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, కార్యకర్తలంతా ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co